


సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ,
మహబూబాబాద్, జయశంకర్
భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 4 | మే | 2025 | పేజీలు : 16




# దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది

సన్న బియ్యం పంపిణీతో 84 శాతం నిరుపేదలకు ఆకలి తీరుతుంది

ధాన్యం పండించడంలో ఉమ్మడి రాష్ట్రంలోని రికార్డును అధిగమించాం

రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

భారీ స్థాయిలో భద్రకాళి చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులు

రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ
మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, మే 0 3, మేజర్ న్యూస్ సూర్య: దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర సాగు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా సాగు నీటి పారుదల, పౌర సరఫరా శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర మిగతా 2లో..



## వరి ధాన్యం తడవకుండా చూడాలి..

సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్

ధర్మసాగర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్



4 లో



4 లో

## ఆలుబాకలో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా..?

పట్టించుకోని అధికారులు

## నీట్ ప్రవేశ పరీక్షకు పటిష్ట బందోబస్తు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి: మే 0 3, మేజర్ న్యూస్ : నీట్ ప్రవేశ పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో (నేడు) ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ మిగతా 2లో..

# దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది

మొదటి పేజీ తరువాయి..

రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్కలతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగు నీటి పారుదల శాఖ అభివద్ధి పనుల పురోగతి, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ ను కూడా సందర్శించడం జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలను స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండని వరి పంట తెలంగాణలో వానాకాలం, యాసంగిలో పంటలు పండిందన్నారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. రబీ, యాసంగి సీజన్లకు సంబంధించి సన్న ధాన్యానికి 500 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ రెండు సీజన్లలో తెలంగాణలో పండినంత ధాన్యం ఉమ్మడి రాష్ట్రంలో పండలేదన్నారు. 80 నుంచి 84 శాతం జనాభా కు సన్న బియ్యంతో భోజనంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అధికారులు వేరిఫైచేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామన్నారు. 3 లక్షల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎంత ఖ్చనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు. ఎఫ్సీఐకి ధాన్యం అమ్మే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. ప్రభుత్వం సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా ఐదు లక్షల ఎకరాలకు వచ్చే విధంగా సాగునీరు నిరంతరం అందించేలా ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పష్టమైన ప్రణాళికతో రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. ఇప్పుటి వరకు రెండున్నర లక్షల వరకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. దేవాదులను పూర్తి చేసి ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వము కషి చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క బ్యారేజ్ కు తెలంగాణ రాష్ట్రానికి గోదావరి నది జలాలను 40 శాతం పైగా నీటిని కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వంతో పాటు చత్తీస్గడ్ ముఖ్యమంత్రితోను చర్చించినట్లు తెలిపారు. ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు సంవత్సరానికి 23 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన నిధులను కేటాయించి పూర్తి చేయడానికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సాగునీటి పారుదల శాఖను అలోపేతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సూచించిన విధంగా సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు అంశంపై సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు



ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర రెవెన్యూ గహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి॰ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఇరిగేషన్ అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను, ఆగివున్న పనులన్నింటిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి రైతన్నలకు సస్యశ్యామలంగా నీరు అందించడానికి కషి చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. వర్షాకాలంలో ఏవిధంగా ధాన్యం పండించారో అదే విధంగా వేసవిలో కూడా ధాన్యం పంటలను పండించారని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల అందించిన పండించిన ధాన్యాన్ని సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులు ప్రభుత్వం చిత్తశుద్ధి చేస్తుందన్నారు. భద్రకాళి పురాతన చెరువని, 50 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఇది అధికారుల పనితీరు చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జంట నగరాలు అద్భుతమైన ట్యాంకు అని, బ్యాలెన్స్ వర్క్ ను షార్ట్ టెండర్లను పిలిచి పూర్తి చేస్తామన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు పనులు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ



సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో గిరిజన గ్రామాలు అధికంగా ఉన్న దష్ట్యా ఆయా గ్రామాల పరిధిలో వాగులు ఉన్నందున చెక్ డ్యామ్ లను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి కాలువల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా తమ తమ నియోజకవర్గాలలోని సాగునీటి కాలువలు, చెరువులు, వాగులు, సాగునీటికి ఇబ్బందులు, తదితర సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, భూపాలపల్లి, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కె ఆర్ నాగరాజు, సత్యనారాయణ రావు, మురళి నాయక్ లు మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని మంత్రి దష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగు నీటి పారుదల శాఖకు సంబంధించి ఎమ్మెల్యేలు సూచించిన అంశాలపై ఈఎన్సీ అనిల్ కుమార్, అశోక్ కుమార్ వాటిని పరిష్కారానికి తీసుకోనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ ప్రావీణ్య, సత్య శారద, అద్వైత్ కుమార్ సింగ్ , దివాకర్ టిఎస్, రిజ్వాన్ భాషా షేక్, రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్లు, సాగునీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు







## చెల్పూర్ లో త్వరలో బస్టాండు నిర్మాణం

### రూ.5 కోట్లతో ఆధునిక హంగులు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### అధికారులతో కలిసి బస్టాండ్ స్థల పరిశీలన

గణపురం రూరల్ మే 03 మేజర్ న్యూస్ సూర్య: త్వరలో పారిశ్రామిక ప్రాంతమైన చెల్పూర్ లోరూ.5 కోట్లతో ఆధునిక హంగులతో బస్టాండు నిర్మాణం చేపట్టనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఆయన జెన్ కో అధికారులతో కలిసి బస్టాండు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసీఎస్ఆర్ నిధులతో రెండెకరాల విస్తీర్ణంలో త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఏడాది లోపు అందుబాటులోకి వస్తుందనిసీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జెన్ కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగ విలువలనుకాపాడడం మన కర్తవ్యం

### డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్

### కులమతాలకతీతంగాప్రజలందరికీ సమన్యాయం చేసేది కాంగ్రెస్

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి

నెల్లికుదురు మే 3 మేజర్ న్యూస్(సూర్య): కులమతాలకతీతంగా ప్రజలందరికీ సమన్యాయం లభించేదికాంగ్రెస్ పార్టీలోనేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని హనుమాన్ నగర్ తండా, నైనాల, పార్వతమ్మ గూడెం గ్రామాలలోమండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్అధ్యక్షతనగ్రామాల సెంటర్ నుంచి గ్రామపంచాయతీ వరకుర్యాలీ తీసి, జై భీమ్ జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమాన్నినిర్వహించారు. అనంతరంబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డితో కలిసి బాలాజీనాయక్ మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలోపాలు పంచుకొని భారత స్వాతంత్రాన్ని సాధించినదికాంగ్రెస్ పార్టీఅని,కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన హామీలను పేర్లు మారుస్తూకాంగ్రెస్ పార్టీ పై దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి తండాలోకాంగ్రెస్ పార్టీ అమలుపరిచినపథకాలు ఉందనేది ఏదీ లేదని అన్నారు.బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని కించపరిచేలా మాట్లాడుతుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియానికి 500 బోనాసిస్తున్నామని, రేషన్లోసన్న బియ్యం ఇస్తున్నామనిఎలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్కటి ప్రజలకు లబ్ధిపొందే లానే ఉన్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వంకులం మతం అంటూ విభేదాలు సృష్టిస్తూ,కాంగ్రెస్ పార్టీనిదోషుల చూపిస్తుందని



అన్నారు.రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకునేలాప్రతి వర్గానికి న్యాయ చేకూరేలా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు జాగీరీ యాకసాయిలు,బెళ్లి నరసయ్య,మద్దెల సమ్మయ్య, మంగీలాల్, మండల నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, ఆకుతోట సతీష్,శ్రీపాల్ రెడ్డి,జాటోతువీరన్న నాయక్, యాసం యాకయ్య, ఇసంపెల్లి వెంకటేష్, బొమ్మోజుఅనిల్, ఎర్రంశెట్టి సీతారాములు, గుగులోతువెంకన్న,అశోక్, బిక్షపతి,జిలకర యాలాద్రి, పెరుమాండ్ల సమరం, దండంపెల్లి సోమన్న, తోట యాకయ్య,నిదానపెల్లి ప్రవీణ్ ,యాకూబ్ నాయక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చ్ నిర్మాణానికి స్థల పరిశీలన



రేగొండ, మే 03, మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ ఆర్చ్ నిర్మాణానికి శనివారం స్థలాన్ని పరిశీలించారు. హైదారాబాద్ కి చెందిన డా.ఏడునూతుల సీతారాంరెడ్డి ఆర్చ్ నిర్మాణానికి ముందుకు వచ్చారు. కాగా తమిళనాడు కు చెందిన శిల్పి సుబ్రహ్మణ్యంతో నిర్మాణ అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా డా.సీతారాం రెడ్డి మాట్లాడుతూ... మా తాత సీతారాంరెడ్డి తన భూమిలో విగ్రహాలు లభించడంతో స్వాతంత్ర్యం పూర్వం వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారని అన్నారు. వారి పేరును నిలబెట్టేలా అంచలంచెలుగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్చ్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామని అన్నారు. ఆర్చ్ నిర్మాణ శిల్పికి సీతారాం రెడ్డి తక్షణమే లక్ష రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త అర్చకులు సురేష్ ఆచార్యులు, ఆలయ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామాల రమేష్, ధర్మకర్త అశోక్ రెడ్డి, గ్రామస్తులు ఏనుగు జనార్దన్ రెడ్డి, పొద్దుటూరి వెంకట్ రెడ్డి, వాకిటి సురేందర్ రెడ్డి, అనుష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోశయ్య



వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య మే 3: ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్ధన్నపేటలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనదనీ వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి. పోశయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ దోస్త్ 2025-26 నోటిఫికేషన్ మే 2 వ తేదీన వెలువడిౌదని, మొదటి దశలో మే 3 వ తేదీ నుండి మే 21 వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని, 10 వ తేదీ నుండి వెబ్ ఆప్షన్స్ 22 వ తేదీ వరకు కూడా పెట్టుకోవచ్చు అని, వర్ధన్నపేట మండలంలోని గ్రామాలలో ఉన్న ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్ధన్నపేటలో దోస్తు ద్వారా అడ్మిషన్లు పొందగలరని, దోస్త్ సేవలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే కళాశాలలో 8106056196 ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.జి. పోశయ్య పిలుపునిచ్చారు.

## నూతన ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

### ఉపాధిహామీ, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష



మల్హర్, మే 03 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల ఎంపిడిఓగా ఎన్ శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో గా ఎన్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించడంతో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. విదులలో నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస పథకం, ఉపాధి పనులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హరీష్ తో పాటు, అన్ని గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ అభివృద్ధే, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### రాజధాని ఏసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్ మే 3 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ఆర్టీసీ అభివృద్ధి ప్రయాణికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూర్పట్టణంలో హైటెక్ హంగులతో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త సర్వీస్ లను లాంచ్ చేస్తూ వస్తున్న తెలంగాణ ఆర్టీసీ తాజాగా రెండు రాజధాని ఏసి బస్సులను స్థానిక డిపోకు అందించగా, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో డిపో మేనేజర్ పద్మావతి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఈ బస్సు తొర్రూర్ వయా తిరుమలగిరి,మోత్కూర్ మీదుగా హైదరాబాద్ పట్టణానికి సర్వీస్ అందించనుంది, ప్రయాణికులతో కలిసి,కొత్త రాజధాని బస్సులో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి టికెట్ కొని, ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు,హైటెక్ హంగులతో రూపొందించిన ప్రైవేట్ బస్సులకు దీటుగా రూపొందించిన ఈ బస్సులను ప్రయాణికులకు సౌకర్యం కోసం సురక్షితమైన వేగవంతమైన ఏసి బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు భవిష్యత్తులో అందిస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఆర్టీసీలో వీలైనంత సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు.బస్సు సేవలను అందరు వినియోగించుకోవాలని కోరారు.



ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా నిత్యం పర్యవేక్షించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్, కంట్రోలర్, జాటోత్ రమేష్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, గంజి విజయ్ పాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ టౌన్ పార్టీ అధ్యక్షులు, సోమ రాజశేఖర్ ఆర్టీసీ యాజమాన్యం, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.





# శోభాయమానంగా గణనాధుని శోభాయాత్ర

### ఉత్సవమూర్తికి భక్తుల నీరాజనాలు

### కొనసాగుతున్న వసంతోత్సవాలు

వరంగల్ లీగల్: 3 మే: మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట శ్వేతార్క గణపతి 27వ వసంతోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి గణనాధున్ని గజముపై జాతీయ రహదారిపై శోభాయమానంగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, పలు వ్యాపారవేత్తలు ధ్వజారోహణ చేసి గజారోహణ ఊరేగింపుని ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి కృష్ణ ,రాధాకృష్ణ శర్మలు కర్పూర నారికేలా హారతి ఇచ్చి శోభాయాత్రను ప్రారంభించారు. గణనాధుని శోభాయాత్రలో కాజీపేట పుర ప్రముఖులు, భక్తులు పలు వ్యాపారవేత్తలు దేవాలయ కార్యకర్తలు, హుజురాబాద్ కూచిపూడి నాట్య బృందం తపస్వి డ్యాన్స్ అకాడమీ, సీతారత్నం బృందాలు కోలాట ప్రదర్శనలు, పలువురు భక్తి నృత్య గీతాలతో శ్వేతార్క దేవాలయం నుండి కాజీపేట ప్రధాన కూడలి మీదుగా,రెహమత్ నగర్





కూడలి నుండి తిరిగి దేవాలయం వరకు గజానన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్ర తమ ఇళ్ళ ముందు వెళ్తున్న క్రమంలో పలువురు భక్తులు శ్వేతార్క గణపతి స్వామివారి ఉత్సవమూర్తికి మంగళ హారతులు, నిరాజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు మాదాసి కవిత, గంటా సీనమ్మ, నల్లెల ఉమారాణి ,రేబెల్లి అరుణాదేవి, సుప్రజ, వెంకట నరసమ్మ, కృత నాగలక్ష్మి తుల శ్రావణి సుజాత సింధూ మహేశ్వరి భాగ్యలక్ష్మి పిట్టల పద్మ దూసెట్టి అనురాధ ,తుమ్మ శ్రీనివాస్ చొక్కారపు శ్రీనివాస్ ,వెలిశెట్టి రఘు, ఎలుగూరి వేణుగోపాల్, శంకరయ్య, పిట్టల రమేష్, కమటల భాస్కరరావు ,కమటాల స్వరూప్ చంద్, వెంకట సాయి తేజ, గౌతమ్, సాయిరాం, వరికోల్ సాయికుమార్ ,పాక పవన్ కుమార్, వరికోల్ వీరేందర్ ,దేవులపల్లి సదానందం, జక్కు రమేష్, పుల్యాల అరుణ్రెడ్డి ,పాక మని సాయి, దేవాలయ అర్చకులు మనోజ్ త్రిపాటి, హరికృష్ణ స్వామి, ఆనంద్ కుమార్ త్రిపాటి, రోహిత్ ఉపాధ్యాయ ,దేవాలయ మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పీఆర్వో మణిదీప్, గంటా శ్రీనివాసరావు తదితరులు శోభయాత్రలో పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 03 మేజర్ న్యూస్:నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పికిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలల్లో 105 మంది మొత్తం 345 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వ్యర్ధాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.4వ తేది మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.





నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దనితెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ముందుగానే నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ ఫోటో) తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసేయ్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న,పర్యవేక్షక అధికారులు ఆర్ శ్రీధర్, బి.బాలు నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం తడవకుండా చూడాలి

## సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్

### ధర్మసాగర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్



ధర్మసాగర్ మే 3 (మేజర్ న్యూస్) ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడవకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకొని రైతులకు అండగా నిలవాలని సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్ కోరారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సరస్వతి గ్రామైక్య సంఘం ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించిన సందర్భంగా నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు చేశారు. వరి ధాన్యం కుప్పగా పోసినప్పుడు వర్షం పడుతుందప్పుడు దాన్యం క్రింద, పైన రెండు తార్పాలిన్లు కప్పి కుప్ప చుట్టూ నాలా లాగా మట్టి వేసినట్లయితే మరి ధాన్యం తడవకుండా చూసుకోవచ్చని ఆయన సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా టెక్నాలజీని ఉపయోగించుకుని త్వరలోనే మాయిశ్చరైజర్ చేసుకునే విధంగా చర్యలు తీసుకో ఉన్నామని ఆయన తెలిపారు. ధాన్యం శుభ్రత కోసం మిషన్లను ప్రతి ఒక్కరు వాడి దాన్యంలో ఇలాంటి కలుపు, మట్టి పేల్లలు లేకుండా చూసుకోవాలని దాంతో ధాన్యానికి మంచి రేటు వస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ చౌహాన్ వెంట సివిల్ సప్లై డిఎం మహేందర్, ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ,డి సి ఎస్ కొమురయ్య, డిసిఒ సంజీవరెడ్డి, డిపిఎం ప్రకాష్, ఏపీఎం అనిత, సీసీలు కవిత, రమాదేవి, దానయ్య, ధాన్యం కొనుగోలు ఇన్చార్జి రాధిక, సభ్యులు ప్రసన్న ,లక్ష్మి ,కల్పన, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఫిజియోథెరఫీ క్యాంపు



స్టేషన్ ఘనపూర్, మే03,మేజర్ న్యూస్ (సూర్య): వాసవి వనిత ప్లాటినం క్లబ్ స్టేషన్ ఘనపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వాన్స్ మ్యాగ్నెట్ ఫిజియోథెరపీ క్యాంపు శనివారం ముగిసింది. సందర్భంగా అధ్యక్షురాలు గన్ను కళావతి ప్రధాన కార్యదర్శి స్వర్ణ మంజుల కోశాధికారి జయలలిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా చైర్మన్ గార్లపాటి శ్రీలత హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో ప్రమాణం స్వీకారము చేసిన దగ్గర నుండి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం సంతోషకరమన్నారు. అలాగే అడ్వాన్స్ మాగ్నెట్ ఫిజియోథెరపీ సెంటర్ ఆరు రోజులుగా దాదాపు 100 మందికి ఫిజియోథెరపీ చేయించడం కొరకు సహకరించిన క్లబ్ నిర్వాహకులను అభినందించారు.స్టేషన్ ఘనపూర్ వాసవి వనిత ప్లాటినం క్లబ్ జిల్లాలోనే రెండో స్థానంలో ఉందన్నారు ఇక ముందు కూడా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రథమ స్థానంలో ఉండాలనిఅందుకు తన వంతు సహాయ సహకారాలు క్లబ్ కు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలుబాకలో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా..?

### పట్టించుకోని అధికారులు

వెంకటాపురం నూగూరు, మే 3 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లావెంకటాపురం మండల పరిధిలోఆలుబాకలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారిపోయింది. అడ్డూఅదుపూ లేకుం డా తవ్వకాలు సాగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో మాఫియా మరింతగా రెచ్చిపోయి . రెండేళ్లుగా ఇదేగ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారిపోయింది. అడ్డూఅదుపూ లేకుం డా తవ్వకాలు సాగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో మాఫియా మరింతగా రెచ్చిపోయి . రెండేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్, అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసు హెచ్చరికలను పెడచెవిన పెడుతున్న అక్రమార్కులు ఫిర్యాదు చేసినవారిపై దాడులకు పాల్పడుతున్నారు. అక్రమంగా గ్రావెల్ తవ్వకాల ను ఇసుక మాఫియా తవ్వుతూ రెచ్చిపోతుందని రాత్రి పగలు తేడా లేకుండా టిప్పర్లతో గ్రావెల్ తోలుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాము అధికార పార్టీ నేతలమంటూ ప్రభుత్వానికి రావలసిన రాయల్టీకి గండి కొ డుతూ వందలాది టిప్పర్ల గ్రావెల్ ను ఇసుక మాఫియ తరలించుకు పోతున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియా అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉన్నతాధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో

# ఎక్కువ ఆయకట్టు కు సాగు నీరందిస్తాం

### రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### ధర్మసాగర్ లో టన్నెల్ పనులను పరిశీలించిన మంత్రులు ఎమ్మెల్యేలు

ధర్మసాగర్ మే 3 ( మేజర్ న్యూస్); రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో, ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో టన్నెల్ పనులను శనివారం పరిశీలించడానికి ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మెగా ఇంజనీర్లు, దేవాదుల ఇంజనీర్లతో మంత్రుల బృందం చర్చించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి సాగునీరు, పట్టణ ప్రాంతానికి తాగునీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రులు అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. దేవాదుల



ద్వారా తక్కువ ఖర్చుతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృత నిష్యంతో ఉందని మంత్రులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత పరంగా దేవాదాలను ఎంపిక చేసిందని తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగునీ అందించినకై ఈ ప్రాజెక్టు పనులు గతంలోనే పూర్తయినప్పటికీ 23 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ సాగు కోసం కేటాయించి క్యాపిటలైజెషన్, ల్యాండ్ అక్రిజేష్ప 1000 కోట్లు ఖర్చుపెట్టి ఉన్నట్లు మంత్రులు తెలిపారు.



ధర్మసాగర్ రిజర్వాయర్ ను ఎగువ ప్రాంతాలకు లిఫ్ట్ చేసి రైతులకు సాగునీరు అందించనున్నామని మంత్రులు తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేవాదుల పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు తెలిపారు. దేవాదుల సిఇ అశోక్, మెగా ఏవిపి శ్రీనివాస్ లతొ మంత్రులు వివిధ అంశాలపై చర్చించారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడానికి పైప్ లైన్ల వెల్డింగ్ పనులు జాగ్రత్తగా చేయాలని మీరు వెల్డింగ్ చేసి చోటే లీకేజీలు అవుతున్నాయని మంత్రులు మెగా శ్రీనివాసును, దేవాదుల అశోక్ లతో చర్చించారు. ప్రెషర్ వల్లనే పైపులైన్లు పదేపదే లీక్ అవుతున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రుల పర్యటన ఇది మూడవసారి కావడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా



అన్ని విషయాలపై అధికారులు అప్రమత్తంగా ఉండి పనులు సత్వరమే పూర్తయ్యేలా చూడాల్సిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఎగువ ప్రాంతానికి సాగునీరు అందించిన ధ్యేయంగా తమ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పనిచేస్తుందని మంత్రులు తెలిపారు. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి వినతిపత్రంజనగామ జిల్లాలోని తపస్ పల్లి, గండిరామారం రిజర్వాయర్లకు విధులు మంజూరు చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రులకు వినతి పత్రం అందించారు. జనగామ ప్రాంతంలోని మినీ లిఫ్ట్ ఇరిగేషన్ లు పూర్తిచేస్తే ఎగువ ప్రాంతాలైన జనగామ జిల్లా, సిద్దిపేట జిల్లాలోని పలు ప్రాంతాలకు సాగునీరు అందించవచ్చని డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు స్థానిక శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి, విశ్రాంత ఐపీఎస్ అధికారి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తొర్రూర్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు దేవాదుల ఇంజనీర్లు అశోక్, వెంకటేశ్వర్లు, సీతారాం, రాజు, మెగా సంస్థ ఇంజనీర్ ఏవీపీ శ్రీనివాస్, ఎమ్మార్వో సదానందం,

# నేడే నీట్ పరీక్ష

### రెండు పరీక్ష కేంద్రాలలోని ఏర్పాట్లను

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,మే 0 3, మేజర్ న్యూస్: జిల్లాలో ఆదివారం(నేడు) జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆదివారం మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా నీట్ పరీక్ష నిర్వహణ కోసం కేటాయించిన హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల, కాకతీయ ప్రభుత్వ కళాశాలలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించి ఆయా కేంద్రాలలో పరీక్షా నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.







**IN THE COURT OF DISTRICT CONSUMER DESPUTES REDRESSAL COMMISSION AT MAHABUBNAGAR**

**CC No. 89 of 2024**

Between
Pakiraiah S/o Sayanna,
...Complainant
And
1. The Managing Director
Akshara Townships Private Limited,
Hanmakonda - 506 001, Dist. Warangal
... Opposite party No.2
To
1. The Managing Director
Akshara Townships Private Limited,
D.No.1-7-1385, Ground Floor, Advocates Colony, Hanmakonda - 506 001, Dist. Warangal
.....Opposite Party No.2

Take notice of the fact that the above case is filed by the complainant u/s 35 of the Consumer Protection Act 2019 against you ie., the opposite party No.2 above. The above case stands posted on 23-05-2025 before this Hon'ble Commission for your appearance. Hence it is hereby directed to appear you before this Hon'ble Commission on thy said date ie., on 23-05-2025 at10:30 am in person or through an Advocate without fail. Otherwise the matter will be decided against you on the material facts available on record.

"BY THE ORDER OF THE COMMISSION"

**AAKYAPOGU ADAMS**
**Advocate**
Office H.No.1-6-67/5, 1st Floor,
Naaz Complex, Yerra Satyam X Roads,
Mahabubngar - 509 001
Cell 9440546983

# దేవాదుల ప్రాజెక్టు ను పూర్తి స్థాయిలో పూర్తి చేస్తాం

**రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 0 3, మేజర్ న్యూస్ సూర్య: దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి





ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్చాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటిపారుదల శాఖ ఈఎన్సి అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి


**సర్కారు నిర్లక్ష్యంతోనే రైతులకు తీరని నష్టం**

**విపత్తుపై పాలకులకు ముందుచూపు లేదు**

**ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం అందించాలి**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మహాదేవపూర్ మే 03 మేజర్ న్యూస్ సూర్య: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యం మూలంగానే రైతులకు తీరని నష్టం వాటిల్లిందని, అకాల వర్షం ద్వారా జరిగిన పంట నష్టానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. రైతులు అనేక కష్టాలను ఎదుర్కొంటూ పుట్టెడు పెట్టుబడులతో సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో చేజారి పోతే ఎంత బాధ ఉంటుందో పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఈ సీజన్లో అకాల వర్షాలు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదిహేను ఇరువై రోజుల క్రితం కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తే మాయిశ్చర్ రాలేదంటూ కాంటాలు పెట్టకపోవడం మూలంగానే ఇంత పెద్ద మొత్తంలో నష్టం





జరిగిందని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం జరిగితే అడిషనల్ కలెక్టర్ వచ్చి చూసివెళ్లాడే కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం స్థానిక మంత్రి స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీపాద ట్రస్ట్ పేరున పంట నష్టపోయిన రైతులకు పదివేల చొప్పున అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి రూ.50వేల చొప్పున ఇప్పించి ఆదుకోవాలన్నారు. మండలంలో ఇంత పెద్ద విపత్తుకు ప్రభుత్వంతోపాటు అధికారులు, పాలకులే కారణమని, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ ఒక రైతు బిడ్డగా ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా కనీసం రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చే కమిషన్ ను రైతులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు వినియోగించాలని ఆయన హితవు పలికారు.ప్రజా ప్రభుత్వమని, వందేళ్ల చరిత్ర ఉందని గొప్పలు చెప్పుకోవడం కాదని, ఇలాంటి విపత్తు జరిగితే రైతులకు అండగా నిలిచి భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి అండగా నిలుస్తామని, ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక మంత్రి స్పందించి అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు సరైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు న్యాయం చేకూరుస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మహిళా అధ్యక్షురాలు గీతాబాయి, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, సీనియర్ నాయకులు ప్రకాష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

## ప్రపంచం మొత్తం సోషలిజం వైపు చూస్తుంది

**కమ్యూనిస్టుల విస్తరణే దేశానికి రక్షణ**

**సిపిఐ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సి.హెచ్ రాజారెడ్డి**




స్టేషన్ ఘనపూర్, మే03, మేజర్ న్యూస్(సూర్య): కమ్యూనిస్టులు దేశానికి చాలా అవసరమని సీపీఐ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి అన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలో సిపిఐ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టుల వల్లనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రపంచం మొత్తం సోషలిజం వైపు చూస్తుందని సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. రానున్న రోజులు కమ్యూనిస్టులవేనని అన్నారు. ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వం ఖాగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలని మన దేశ పౌరుల మీదకు సైన్యాన్ని పంపడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి సముద్రాల రాజు, సహాయకార్యదర్శి జీడీ ఆశీర్వాదం,బూర్ల యాదగిరి,బండారు యాదగిరి, ఎం డి రహ్మతుల్లాహ్, ఎండీ యునుస్, తోట రమేష్, పొన్న సాయిలు, జీడీ నర్సయ్య, పెండేల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో పలువురు చేరిక



మల్హార్, మే 03 మేజర్ న్యూస్ సూర్య : మంథని పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధుకర్ నివాసం రాజగృహలో శనివారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన అడుప కిషన్, సుధాటి వెంకటేష్ లు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నంనేని మధుసూదన్ రావు, నాయకులు మేచినేని మల్హారావు, బండ రాజు, శేనం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల నష్టం పై సమాచారం ఇవ్వండి





## నష్టం జరిగిన తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్

గణపురం రూరల్ మే 03 మేజర్ న్యూస్ సూర్య:గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు గాలుల వల్ల జిల్లాలో ఉద్యాన పంటలకి నష్టం జరగగా శనివారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునీల్ కుమార్ సందర్శించారు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం సమీపంలో దెబ్బతిన్న రత్నం బాబుకు చెందిన మామిడి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రేగొండ మండలంలోని రేపాక, భాగర్తీపేట లో అరటి పంట లను మహాదేవపూర్ ఉద్యాన శాఖ అధికారి వై. మణి మహా ముత్తారం మండలంలోని పొలారంలో మునగ తోటను సందర్శించి జరిగిన నష్టాన్ని అంచన వేయడం జరిగిందన్నారు రైతులు ఉద్యాన పంటల పరంగా నష్టం జరిగిన వెంటనే సంబందిత వ్యయసాయ విస్తరణ అధికారులకు వ్యవసాయశాఖ మండల అధికారులకు గాని, ఉద్యాన శాఖ అధికారులకు గాని సమాచారం అందించాలన్నారు.

# కొండపర్తి లో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

వరంగల్ లీగల్: మే 3: మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అయినవోలు మండలం కొండపర్తి గ్రామంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె. పట్టాభి రామారావు శనివారం ప్రారంభించా రు. ఈ సందర్భంగా హాజరైన గ్రామ ప్రజలతో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు భార్యాభర్తల మధ్య ఏర్పడ మనస్పర్ధలను, కుటుంబాల మధ్య ఏర్పడే చిన్నచిన్న వివాదాలను, భూ తగాదాలను కోర్టు వరకు రాకుండా కమ్యూనిటీ మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుతంగా పరిష్కరించగలిగితే సత్ఫలితాలు ఉంటాయని అభిప్రాయ పడ్డారు. ప్రశాంతమైన సమాజ స్థాపనకు కమ్యూనిటీ పెద్దలు నడుం






బిగించాలని పిలుపునిచ్చారు. ఇటీవల రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మీడియేషన్ సెంటర్ల ఏర్పాటు క్రమంలో కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లకు మూడు రోజుల శిక్షణ ఇచ్చిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే, ఐనవోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది, కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు, గ్రామ ప్రజలు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### వివిధ దేశాల సుందరిమణుల ఖిలా వరంగల్

## సందర్శనకు పక్కడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, మే 0 3, మేజర్ న్యూ సూర్య: వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన ఖిలా వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమష్టిగాపక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఖిలా వరంగల్ లో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో చేయు ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మిస్ వరల్ కంటెస్టెంట్ సందర్శన సందర్భంగా కోటలో ఫ్లిక్ మార్కెట్ సందర్శన, వరంగల్ డరిస్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, సౌండ్ అండ్ లైటింగ్, వరంగల్ చేనేత స్టాల్స్ ఏర్పాటు, తగినంత వెలుతురు, పటిష్ట భద్రత, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర ఏర్పాట్ల నిర్వహణకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ డీజీఎం నాతన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ, సహాయ అధికారి సూర్య కిరణ్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా హార్టికల్చర్ అధికారి గైడ్ రవి, ఈ నరేష్ పాల్గొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షకు పటిష్ట బందోబస్తు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

మొదటి పేజీ తరువాయి..

సన్ ప్రీత్ సింగ్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ లోపల ఉన్న అన్ని జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయని చెప్పారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్ప నిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారం, వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని తెలిపారు. ఫుల్ షరట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షరట్స్ మాత్రమే వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాన్స్పరెంట్ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు

### ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపికను త్వరగా పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇళ్లను అందిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరమ్మ ఇళ్లపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, పరిశీలన అధికారులతో గూగుల్ మీట్ ద్వారా ఆయా పురపాలికలు, మండలాల వారీగా ఎంత మేరకు పూర్తి చేశారో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో భాగంగా జనగామ నియోజకవర్గంలో 13మంది, ఘనపూర్ స్టేషన్ నియోజకవర్గంలో





17మంది, పాలకుర్తి నియోజకవర్గంలో 10 మంది పరిశీలన అధికారులు సర్వే చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు లక్ష్యాల వారీగా నిర్దేశించుకొని అర్హుల ఎంపికను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సజావుగా సర్వే చేయాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే సర్వే చేసిన వివరాల పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. పరిశీలన చేసే క్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం తగదని, సర్వేను పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పరిశీలన పూర్తి కాగానే అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించాలని వెల్లడించారు. సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.



# అధికారంలో లేకున్నా ఆపదలో ఉన్న వారిని మరువం

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

### బాధితులకి క్రియాశీల సభ్యత్వ చెక్కు అందించిన మాజీ ఎమ్మెల్యే

నెల్లికుదురు మే 3 మేజర్ న్యూస్(సూర్య): టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్ప టికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఎన్నటికీ మరువదని,ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుందనిమాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు.శనివారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన ముంజంపల్లి రాజు భార్యఅనూష సంవత్సరం క్రితం యాక్సిడెంట్ లో మరణించడంతోఅప్పటికే క్రియాశీల సభ్యత్వ నమోదు చేసుకోవడంతో భార్యను కోల్పోయిన అతనికిమాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ హనుమకొండలోని అతని నివాసంలో 2 లక్షల రూపాయల క్రియాశీల చెక్కును అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అనిభరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ డైరెక్టర్ కొయ్యేడి వెంకన్న, యువజన విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమ్మినేని సందీప్, నాయకులు పోన్నమనేని రజనీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్ ను సద్వినియోగం చేసుకోండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5 శాతం రిబెట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై కమిషనర్ తో కలసి అధికారులతో సమీక్షించిన మేయర్

వరంగల్ టౌన్ ,మే 0 3 , మేజర్ న్యూస్ సూర్య: ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడవ తేదీ వరకు గడువు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5 శాతం రిబెట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ ద్వారా ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ పొందవచ్చు అని, ఇప్పటివరకు బల్దియా వ్యాప్తంగా 25 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. ఇంక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని కోరారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ ప్లాట్ ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించు గడువు నేటితో ముగుస్తుందని, ఇప్పటివరకు 30,500 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణకు 170 కోట్ల రూపాయల ఫీజు చెల్లించారని తెలిపారు. అధికారులు ఫీజులు





చెల్లించిన వారికి త్వరితంగా క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్ లు జారీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శుక్రవారం హైదరాబాద్ లో హీట్ వేవ్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఏక్షన్ ప్లాన్ విడుదల చేసి ఆదేశించిన విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. వేసవిలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని మేయర్ అధికారులను కోరారు. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పుల దృష్ట్యా ఇప్పటికే నగర వ్యాప్తంగా చలివేంద్రాలు, ముఖ్య కూడళ్ల వద్ద గ్రీన్ షేడ్లు బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడుగా కుక్కలకు, పక్షులకు నీతి తొట్టెలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక ఉష్ణోగ్రత



వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అందుకుగాను కమర్షియల్ కాంప్లెక్స్ సెల్లార్లలో నిర్మాణాలు లేకుండా చూడాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. టపాకాయలు తయారు కేంద్రాల వద్ద, ఎక్కువ గన్నీ బ్యాగులు ఉన్నచోట్ల, ప్లాస్టిక్ సామాగ్రి అధికంగా ఉన్న ప్రాంతాల్లో నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి రెడ్ మార్క్ స్టిక్కర్ వేసి వర్షాకాలానికి ముందే ఆయా శిథిల గృహాలను తొలగించేలా ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని డిఎఫ్ ఓ ను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ సమన్వయంతో ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్లీ బర్డ్ ద్వారా పన్ను పై 5 శాతం రిబెట్ అవకాశం ఈ నెల 7వ తేదీతో ముగిస్తున్నందున ఆస్తి పన్ను చెల్లింపుదారులు చెల్లించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. సమీక్షలో అదనపు కమిషనర్ జొన, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్, డీఎఫ్ఓ శంకర్ లింగం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత కు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి -జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. రవి రాథోడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే3,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నందున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు “వడదెబ్బకు” గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. రవి రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

**లక్షణాలు:**

వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు.

ప్రథమ చికిత్స : వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.

**జాగ్రత్తలు** : వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.

**గమనిక** : ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## సమాజంలో పాత్రికేయుల సేవ అమూల్యం-బానోత్ బిక్షపతి..



కేసముద్రం, మే 3 : సమాజంలో పాత్రికేయుల సేవలు అమూల్యం అని తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పీ మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షపతి అన్నారు. శనివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా బానోతు బిక్షపతి పాత్రికేయ సోదర, సోదరీమణులకు శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ఒక మూలస్తంభం అని, సత్యాన్ని వెలికి తీసే కర్తవ్య నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పాత్రికేయులు చూపే నిబద్ధత, ధైర్యం సమాజాని కి మార్గదర్శకంగా నిలుస్తుందని,సమాజంలో వారి సేవలు అమూల్యం అని బానోతు బిక్షపతి కొనియాడారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు



దేవరుప్పుల మే 03 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిధిలో శనివారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సదయ్య కానిస్టేబుల్ అశోక్ నీర్మాల గ్రామ పరిధిలో ఇసుక లోడ్ తో వెళ్తున్న ఒక ట్రాక్టర్ ను చూసి ఆపి అనుమతుల గూర్చి అడుగగా సదరు ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ ఎలాంటి అనుమతులు లేవని తెలుపగా అట్టి విషయాన్ని స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ కు తెలిపి ఆ ఇసుక లోడు ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి నీర్మాల గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొప్పుల బిక్షపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను సహించేది లేదని నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## పెనుగొండ గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క..

## ములుగు సీఐ దారం సురేష్ ను పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క



కేసముద్రం, మే 3: కేసముద్రం మండలం పెనుగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టుగుడెం కు చెందిన ములుగు సిఐ దారం సురేష్ తండ్రి దారం వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం కట్టు గూడెం లోని మృతుడు వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం తోపాటు సీఐ సురేష్ ,కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టీపీసీసీ గుగులోత్ దస్రు నాయక్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న,కదిరే సురేందర్, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టయ్య, కాకి విజయ,వీరారెడ్డి, రావుల కొమరయ్య,కంకల కొమరయ్య, కోయడి అశోక్, ధరం శ్రవణ్,మంగ గణేష్,శేఖర్ రెడ్డి,కనుకుల రాంబాబు,తోట అఖిల్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి ఫైలెట్ ప్రాజెక్టు కింద నడి కూడ మండలం ఎంపిక...





### భూ సమస్యల పై రెవిన్యూ గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలి నడి కూడ తహసిల్దార్ నాగరాజు...

నడికుడ మే 3 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం ప్రారంభించగా హనుమకొండ జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టు కింద నడికుడ మండలాన్ని ఎంపిక చేయడం జరిగింది. మండలంలోని 12 రెవిన్యూ గ్రామాలలో.5 తేదీ నుండి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని గ్రామాలలో భూ సమస్యలు ఎలాంటివి ఉన్న రెవిన్యూ గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారని నడికుడ తహసిల్దార్ నాగరాజు అన్నారు. మండలంలో 12 రెవిన్యూ గ్రామాలకు ఉన్నత అధికారులను రెండు టీం లుగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నియమించడం జరిగింది. చౌటుపర్తి ధర్మారం 5వ తేదీ నిర్వహించబోయే భూభారతి రెవెన్యూ గ్రామ సభలను పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ తహసిల్దార్ నాగరాజు. పరిశీలించారు. ఐదో తేదీ నుండి పదవ తేదీ వరకు నిర్వహించబోయే రెవిన్యూ గ్రామ సభలకు మొదటి టీం. అధికారులు తహసిల్దార్ నాగరాజు. అడిషనల్ గిర్ధవార్ సుజన్ కుమార్ .సర్వేయర్ లక్ష్మీప్రసన్న. జూనియర్ అసిస్టెంట్ ఈశ్వరి. ధరణి ఆపరేటర్ శివ. ఆఫీస్ సబార్డెనెట్ వీరస్వామి లను చౌటుపర్తి ముస్తాలపల్లి పులిగిల్ల చర్లపల్లి నార్లపురం వరి కోల్ గ్రామాలలో రెవిన్యూ గ్రామసభలు హాజరై సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రెండో టీం అధికారులు ఐదవ తేదీ నుండి పదవ తేదీ వరకు గ్రామాలలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించబోయే అధికారులు శుభశైని .శంకర్.గోపికృష్ణ. భాను ప్రకాష్ విజయలక్ష్మి సంపత్ లను ధర్మారం .సర్వాపూర్ కౌకొండ .నడి కూడ. కంటత్మకూర్. రాయపర్తి రెవిన్యూ గ్రామాల గ్రామసభలకు అధికారులు హాజరై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ రెవెన్యూ గ్రామ సభలలో భూ సమస్యలు ఎలాంటి ఉన్న దరఖాస్తులు చేసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని రెవెన్యూ గ్రామ సభలను విజయవంతం చేయాలని తహసిల్దార్ నాగరాజు రైతులను కోరారు.

## మండల యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చారగొండ్ల శివ



పాలకుర్తి మే 03 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చారగుండ్ల శివ పాలకుర్తి మండల యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జనగామ జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్ శివను ఏకగ్రీవంగా ప్రకటించారు.అదేవిదంగా మండల ప్రధాన కార్యదర్శి గా ఇమ్మడి అఖిల్ కోశాధికారి గా పట్టూరి రాకేష్, ఉపాధ్యక్షులుగా రాపాక వెంకటేష్,చారగొండ్ల భరత్, సంయుక్త కార్యదర్శిగా చెన్నూరి దిలీప్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చారగొండ్ల శివ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం విశ్వాసంతో ఈ పదవి కట్టబెట్టిన జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాపాక రఘు లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలిగా బోనగిరి రమాదేవి



పాలకుర్తి మే 03 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బోనగిరి రమాదేవి ని పాలకుర్తి మండల ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జనగామ జిల్లా మహిళా కోశాధికారి తమ్మి స్రవంతి రమాదేవిని ఏకగ్రీవంగా ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శిగా బొగ్గారపు దివ్య జ్యోతి, కోశాధికారిగా నాగమల్ల వనిత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళా ఆర్యవైశ్యుల యొక్క సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం విశ్వాసంతో ఈ పదవి కట్టబెట్టిన జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు మరియు పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాపాక రఘు మరియు మహిళా నాయకురాలకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబురాలకు మాన్యపు బుజేందర్ కు ఆహ్వానం



పాలకుర్తి మే 03 మేజర్ న్యూస్ (సూర్య)ఏలూరులో మే నెల 10, 11 తేదీలలో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు– శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలకు రావలసిందిగా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి,కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజే%శీ%ధర్ కు ఆహ్వానం అందినట్లు తెలిపారు.

శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయ పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారథి లు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు - సాహితీ పట్టాభిషేక మహోత్సవాలకు హాజరై ప్రతిభను కనబరిచాలని కోరుతూ ఆహ్వానం పంపినట్లు బుజే%శీ%ధర్ తెలిపారు. ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు వెళుతున్నట్లు భుజే%శీ%దర్ పేర్కొన్నారు.

# జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నాం..!

### ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు పార్నందుల మహేందర్



భీమదేవరపల్లి, మే 03(మేజర్ న్యూస్ సూర్య):ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తమకు 4 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పార్నందుల మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిరోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేయిస్తూ, రికార్డులు రాస్తూ, ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేయడానికి ఎండకు, వానకు, చలిని భరిస్తూ గుట్టల్లో, చెరువుల్లో, కుంటల్లో బాధ్యతగా పని చేయిస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. జీతాలు లేక కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని తమ గోడు వెళ్లబోసుకున్నాడు. తమపై ఆధారపడ్డ వారికి బుక్కెడు బువ్వ కోసం బంధు, మిత్రుల వద్ద తెచ్చిన చేబదులు కూడా తిరిగి ఇవ్వక, అప్పు కోసం ఇతరుల వద్దకు వెళ్ళలేక పస్తులుండాల్సిన దుస్థితి దాపురిస్తోందని వాపోయారు. ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకొని వెంటనే వేతనాలు చెల్లించాలని మీడియా ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## వెంకటాపురం కాంగ్రెస్ నాయకుల పై ఆరోపణలు సరైనవి కాదు..



పరకాల రూరల్ మే 3 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెంకటాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అవకతవకలు జరిగాయని బిజెపి నాయకుడు పరకాల మండలం మాజీ అధ్యక్షులు ముష్క దేవేందర్ సోషల్ మీడియా ద్వారా పత్రిక ప్రకటన ద్వారా ఆరోపణలు చేయడం సరైనవి కాదు అని వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్లు గ్రామ కమిటీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని అసమర్థులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఇల్లు లేని నిరుపేదలను మాత్రమే గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఎవరి దగ్గర ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఒక రూపాయి కూడా తీసుకోలేదు అని డబ్బులు తీసుకుంటున్నారని అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రామ్ చందర్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుగ్యాల రాజేశ్వరరావు .ఇనుగాల రమేష్. పొలసానిసంపత్ రావు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని సహకారంతో గ్రామ అభివృద్ధి



పాలకుర్తి మే 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఈరవెన్ను గ్రామ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ తెలిపారు. శనివారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఏఎంసీ డైరెక్టర్ అశోక్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న ,మాజీ నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి ,గ్రామ యూత్ ప్రసిడెంట్ ముస్కు రాంరెడ్డి ,తొడుసు మల్లేష్ , కొడిశాల బాబు ,గోరంతల ఎల్లస్వామి ,లొంక లక్ష్మీనారాయణ ,యరా నర్సి రెడ్డి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**-సంఘటిత ఉద్యమాలతోనే కార్మిక హక్కుల సాధన.**

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.**



కురవి మే 3,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రభుత్వాలు తమ నియంతృత్వ ధోరణితో కాలరాసిన హక్కులను మే డే స్ఫూర్తితో సంఘటిత ఉద్యమాలను కొనసాగించి తమ హక్కులను సాధించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాలలో భాగంగా శనివారం సిపిఐ ఆధ్వర్యంలో తట్టుపల్లి గ్రామంలో దొ%శీ%తు రామ్మూర్తి అరుణ పతాకాన్ని ఎదురవేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వలన సంపద కేవలం కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కావడం వల్ల మునుపెన్నడూ లేని విధంగా అసమానతలు పెరిగిపోయి నిరుద్యోగం, పేదరికం ,ఆకలి, ఆనారోగ్యం తీవ్రమయ్యాయని అన్నారు. సోషల్ మీడియాను తమ అవకాశవాద రాజకీయాలకు పెద్ద ఎత్తున వాడుకుని ప్రజలలో అనవసర భ్రమలు పెంచుతూ విద్వేష రాజకీయాలతో తమ పాలనను సుదీర్ఘంగా కొనసాగించడానికి బిజెపి ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ ,బుడమ వెంకన్న, దొంతు సావిత్ర రవి, షేక్ గఫార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి




## - ఎమ్మెల్యే డా:మురళి నాయక్

మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి,మే3 మేజర్ న్యూస్(సూర్య) యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పేర్కొన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శాతన్ రామరాజు తో కలిసి ఆవిష్కరించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని డాక్టర్ మురళి నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, సుధీర్, శ్యామ్, రంగారెడ్డి తదితరులు పాల్గొనగా, అనంతరం డ్రగ్స్,గుట్కా, మాదక ద్రవ్యాలపై రూపొందించిన పోస్టర్లు కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆవిష్కరించారు.

# నన్ను నేరుగా వచ్చి కలవోచ్చు

**మధ్య వర్తులు అవసరం లేదు**

**సమస్యలు పరిష్కరిస్తాం**

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

మహబూబాబుద్ జిల్లా ప్రతినిధి, మే3,మేజర్ న్యూస్(సూర్య): నన్ను నేరుగా వచ్చి కలవోచ్చని, మధ్య వర్తులు అవసరం లేదని సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ అనేది ప్రజలకు సేవ చేయడానికి ఉండే సంస్థఅని, ప్రతి పౌరుడు తమ సమస్యలు, అభ్యర్థనలు, ఫిర్యాదులు నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేసే హక్కు కలిగి ఉన్నారన్నారు. ఇందులో ఎటువంటి మధ్యవర్తులు, సిఫార్సుదారులు, లేదా ఎలాంటి ఇతర ప్రభావాలు అవసరం లేదని తెలిపారు. తనను కలవడానికి ఎవరైనా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి రావవోచ్చని ప్రజల అవసరాలను గౌరవించి, పారదర్శకమైన విధానాలతో స్పందించడానికి కట్టుబడి ఉన్నాము. ఎస్పీ కార్యాలయం ప్రతిరోజూ విధివిధానాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు ప్రజలు తమ సమస్యలను స్వయంగా చెప్పగలగడం ద్వారా సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతుందన్నారు. మధ్యవర్తులు లేదా ఇతరులు ప్రజల సమస్యలను తప్పుగా లేదా వక్రీకరించిన విధంగా తెలియజేసే




అవకాశం ఉందని అందువల్ల, ప్రజల సౌకర్యార్థం మరియు న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో, ఎవరూ ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా కలవచ్చన్నారు. పోలీసులు ప్రజల స్నేహితులుగా ఉండే విధంగా వ్యవహరించడమే మా లక్ష్యయమన్నారు.

# దళిత యువకుడి పై దాడి అమానుషం

**- నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్**

కమలాపూర్ మే 03 మేజర్ న్యూస్ సూర్య :- మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని గూనిపర్తి లో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యకృతంగా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు మోరే ఐలయ్య,మోరే సుభాష్, ముత్యాల వెంకటేష్, గిన్నారపు బాబు,మోరే జయ, మోరే సౌందర్య, మోరే శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# కురవి ఉన్నత పాఠశాలలో చోరీ.

## -రూ.5వేల క్రీడా సామాగ్రి దొంగతనం.

-కురవి మే 3,మేజర్ న్యూస్ (సూర్య ): కురవి ఉన్నత పాఠశాలలో చోరీ జరిగిన సంఘటన శనివారం ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ వాహిద్ తెలిపిన వివరాల ప్రకారం మే 1 2025 గురువారం నాడు గుర్తుతెలియని వ్యక్తులు కురవి ఉన్నత పాఠశాలలోని ఒక గది తాళం పగలగొట్టి లోపల ఉన్న క్రీడా సామాగ్రి భద్రపరిచిన బీరువాను తెరిచి దాదాపుగా 5000 రూపాయల విలువైన క్రీడా సామాగ్రి ని దొంగలించారని తెలిపారు . శనివారం కురవి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి జిల్లా విద్యాశాఖాధికారికి విషయాన్నీ తెలియపరిచామని ఆయన అన్నారు.

# వరి గడ్డి దగ్ధం.



కురవి మే 3మేజర్ న్యూస్ (సూర్య ): ట్రాక్టర్ లో తరలిస్తున్న వరి గడ్డి దగ్ధమైన సంఘటన శనివారం కురవి మండలం ఎలుక చెట్టు తండా జి పి పరిధిలోని మేగ్య తండా లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు లూనావత్ సంజీవ పశుగ్రాసం కై వరిగడ్డి ని తన వ్యవసాయ బావి దగ్గర నుండి ట్రాక్టర్ లో ఇంటికి తరలిస్తుండగా మార్గ మధ్యం లో విద్యుత్ వైర్లు తాకి ట్రాక్టర్ లో ఉన్న గడ్డికి ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. డ్రైవర్ అప్రమత్తమై ట్రాక్టర్ ను పక్కనే ఉన్న ఖాళీ పొలాల్లోకి తరలించి కాలుతున్న గడ్డి ట్రక్కును, ఇంజన్ ను వేరు చేయడం తో ట్రాక్టర్ కు ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.ఈఘటనలో విద్యుత్ తీగలు తాకి గడ్డి పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. బాధిత రైతు విలపిస్తూ సుమారు 10వేల రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరారు

## నడి కూడ చర్లపల్లి లో జిల్లా వైద్యాధికారుల పర్యటన..



నడి కూడ మే 3 మేజర్ న్యూస్ సూర్య:గ్రామాలలో ఆశ వర్కర్లు ఏప్రిల్ మాసంలో ఇంటింటికి సర్వే చేసి తెల్ల మచ్చలు ఉన్న గుర్తించడం జరిగిందని వారికి వైద్య పరీక్షలు నిర్వహించడానికి జిల్లా ఆరోగ్య వైద్య అధికారి శ్రీనివాస్ మరియు వైద్య బృందం శనివారం నడికుడ మండల కేంద్రంలో మరియు మండలంలోని చర్లపల్లి గ్రామంలో హెల్త్ సెంటర్లను పర్యటించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసం లో ఆశ కార్యకర్తలు గ్రామ గ్రామాన సస్పెక్ట్ లెప్రసీ కేసులు తెల్ల మచ్చలు గలవారిని గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేశారు.అట్టి కేసులను పరీక్ష చేసేందుకు జిల్లా స్థాయి అధికారుల బృందం గ్రామాల్లో పర్యటించడం జరుగుచున్నదని అన్నారు . అందులో భాగంగా శనివారం నడికూడ, చర్లపల్లి గ్రామాల్లో పర్యటించి అనుమానస్పద మచ్చలు గల వారిని పరీక్షించినారు. తెల్లమచ్చలు రాగి వర్ణం గలవు, స్పర్శ కోల్పోయి వున్న మచ్చలు, అట్టి తెల్ల మచ్చల పై వెంట్రుకలు రాలి పోయి ఉండడం మరియు గిచ్చితే నొప్పి లేకుండా వుండే మచ్చలు అనుమానస్పదా లెప్రసీ వ్యాధి గా భావించి వెంటనే గ్రామాలోని ఆశ లేదా ఏ ఎన్ ఎమ్ ని కానీ లేక స్థానిక పి హెచ్ సి రాయపర్తి వైద్యధికారిణి ని సంప్రదించి సలహాలు మరియు తగు చికిత్స పొందాలని కోరారు. అనంతరం హెల్త్ సెంటర్ లను పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ ల వైద్యాధికారులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

శాయంపేట, మే 2, మేజర్ న్యూస్ సూర్య :గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన ( డిడియు- జీకే వై ) కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసి ఉపాధి వైపు మళ్ళించే విధంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతంలోని 18-30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువకులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో నాలుగు నెలలు వివిధ రంగాలలో ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి,ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణ జ్ఞానాన్ని పెంచి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం ప్రధానంగా తీసుకున్నారని, ఈ కోవలోనే ఇలాంటి కార్యక్రమాలు, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. శిక్షణలో భాగంగా మండల పరిధిలో సుమారు 50 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నట్లు డిడియు -జి కె వై అధికారులు సునీల్, శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి,మారేపల్లి రవీందర్, చిందం రవి, దుబాసికృష్ణమూర్తి, భాస్కర్, మారేపల్లి రాజు, కటయ్య, కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల డిమాండ్

శాయంపేట, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ సూర్య :కేంద్ర ప్రభుత్వము మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి ముందుకు రావాలని ప్రజాసంఘాల నాయకులువంగర సాంబయ్య, చింతల భాస్కర్. అంకేశ్వర ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు నక్సలైట్ల సమస్యను శాంతి భద్రత సమస్యగా చూడకుండా ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మావోయిస్టుల పేరుతో ఈ దేశము ఉలవాసులైన ఆదివాసీలను అడవి నుండి బయటకు పంపే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని వారు మండిపడ్డారు.గత ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమం కోసం ఎన్నో రకాలైన అడవి హక్కుల చట్టాలను తెచ్చినప్పటికీ వాటిని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కి ఆదివాసులపై యుద్ధాన్ని ప్రకటిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మావోయిస్టుల జాడ లేకుండా చేస్తానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రతిజ్ఞ పూనటం హేయమైన చర్య అని,కేంద్ర ప్రభుత్వం పేదలను కొట్టి సంపన్నులకు ఊడిగం చేసే విధానాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. రాజ్యాంగ హక్కులను పేద ప్రజలకు పూర్తిగా అందించినప్పుడు సామాజిక అసమానతలు లేకుండా ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలను ప్రజల చెంతకు చేర్చినప్పుడు మావోయిస్టు సమస్య ఉండదని తెలిపారు.ప్రభుత్వాలు పేద ప్రజలకు చెందాల్సిన ఎన్నో రకాలైన సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపకుండా వారిని ఆకలితో మాడే విధంగా చేస్తున్నంతకాలము ప్రజల మనసులలో ప్రభుత్వాల పట్ల పూర్తిస్థాయి వ్యతిరేకత వ్యక్తం అవుతుందని తెలిపారు.మావోయిస్టులను అణిచివేయాలనే పేరుతో ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ ప్రజా సంక్షేమమే పరమపదిగా పనిచేసినప్పుడు ప్రజల్లో సామాజిక అసమానతలు అంతరించి పోతాయని అప్పుడు సమాజంలో అందరూ సమానమైన భావన గుర్తిస్తారని ప్రభుత్వాలు ప్రజా ఉపయోగ కార్యక్రమాలను నిర్వహించకుండా ప్రభుత్వాల తప్పులను



ప్రశ్నించకుండా చేయడంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వము మావోయిస్టులు సౌమ్య మానాన్ని పాటించి కాల్పుల విరమణకు పూనుకోవాలని అన్నారు.ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాలలో పోలీసులు వికృతి చర్యలకు పాల్పడుతున్నారని . అటవీ భూములను అక్కడి ఖనిజ సంపదను సంపన్నులకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మావోయిస్టు సమస్యను సామాజికపరమైన సమస్యగా గుర్తించి అసమానతలు తగ్గించి ప్రజలంతా ఒక్కటే అనే భావనను తీసుకు వచ్చినప్పుడు ఆ సమస్యకు నిజమైన పరిష్కారం చూపినట్లు అవుతుందని ప్రభుత్వము మావోయిస్టులు శాంతి చర్చలకు పూనుకోవాలని కోరారు.

## వీరభద్రున్ని దర్శించుకున్న ఇంటిలిజెన్సీ ఎస్పీ.

కురవి మే 3,మేజర్ న్యూస్ (సూర్య ):హైదరాబాద్ ఇంటెలిజెన్సీ ఎస్పీ శ్రీనివాస్ తమ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వాహించారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల సాయం



గూడూరు మే 3 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుర్రం వెంకన్న కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు శనివారం రోజు బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్, 50 కిలోల బియ్యంతో రూ5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బుడిగె సతీష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందువరుసలో ఉంటామని, పేదలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లి సారయ్య, కారింగుల శ్రీను, జున్నూరి వెంకన్న, ధోనికెల కుమారస్వామి, మేరెడ్డి సుమన్, మడి పెద్ది మొగిలి, ధారావత్ కిరియా, ధారావత్ బాలు, పూణే పెద్ద వీరస్వామి, ధోనికల శ్రీనివాస్, గుర్రం ప్రభాకర్ గౌడ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ

పాలకుర్తి మే 03 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పాలకుర్తి బషారద్ గార్డెన్స్ లో కలదని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ లు మరియు జిల్లా కార్యవర్గ ముఖ్య నాయకులు హాజరు కానునట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల వేణు మరియు మండల కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# కాజీపేట నగర వీధుల్లో గణపతి ఊరేగింపు





### జాతీయ రహదారి లో గజరాజు పై గణనాధుని శోభాయాత్ర

కాజీపేట మే 03 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ గణపతి కి జాతీయ రహదారిపై ఎక్కడ జరిగినటువంటి విధంగా గజముపై గణనాధుని ఊరేగింపు కాజీపేట పట్టణములో ఘన ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మరియు పలు వ్యాపారవేత్తలు ధ్వజారోహణ చేసి గజారోహణ ఊరేగింపుని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ లు కర్పూర నారికేలా హారతి ఇచ్చి శోభాయాత్రను ప్రారంభించారు. ఇందులో కాజీపేట పట్టణ ప్రముఖులు మరియు భక్తులు, పలు వ్యాపారవేత్తలు దేవాలయ కార్యకర్తలు హుజురాబాద్ కూచిపూడి నాట్య బృందం, తపస్వి డ్యాన్స్ అకాడమీ సీతారత్నం బృందం, కోలాట ప్రదర్శన చేశారు. పలువురు భక్తి నుత్య గీతాలతో శోభాయాత్ర గావించారు. దేవాలయం నుండి కాజీపేట చౌరస్తా మీదుగా రెహమత్ నగర్ చౌరస్తా నుండి కాజీపేట మసీదు దగ్గర నుండి తిరిగి దేవాలయం వరకు గజానన శోభాయాత్ర నిర్వహించారు. ఊరేగింపు సమయంలో తమ ఇండ్ల ముందు వచ్చినటువంటి శ్వేతార్క గణపతి స్వామివారి ఉత్సవ మూర్తికి భక్తులు మహా మంగళ నిరాజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు మాదాసి కవిత, గంటా సీనమ్మ, నల్లెల ఉమారాణి, రేబెల్లి అరుణాదేవి, రేబెల్లి సుప్రజ, వెంకట నరసమ్మ, కృత నాగలక్ష్మి, తుల శ్రావణి, సుజాత, సింధూ, మహేశ్వరి, భాగ్యలక్ష్మి, పిట్టల పద్మ, దూసెట్టి అనురాధ, తుమ్మ శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, వెలిశెట్టి రఘు, ఎలుగూరి వేణుగోపాల్, శంకరయ్య, పిట్టల రమేష్, కమటాల భాస్కరరావు, కమటాల స్వరూప్, చంద్, వెంకట సాయి తేజ, గౌతమ్, సాయిరాం, వరికోల్ సాయికుమార్, పాక పవన్ కుమార్, వరికోల్ వీరేందర్, దేవులపల్లి సదానందం, జక్కు రమేష్, పుల్యాల అరుణ్ రెడ్డి, పాక మని సాయి, దేవాలయ అర్చకులు మనోజ్ త్రిపాటి, హరికృష్ణ స్వామి, ఆనంద్ కుమార్ త్రిపాటి, రోహిత్ ఉపాధ్యాయ, దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పీఆర్వో మణిదీప్, గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని గజారోహణ ఊరేగింపుని విజయవంతం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గూడూరు మే 3 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుర్రం వెంకన్న కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు శనివారం రోజు బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్, 50 కిలోల బియ్యంతో రూ5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బుడిగె సతీష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందువరుసలో ఉంటామని, పేదలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లి సారయ్య, కారింగుల శ్రీను, జున్నూరి వెంకన్న, ధోనికెల కుమారస్వామి, మేరెడ్డి సుమన్, మడి పెద్ది మొగిలి, ధారావత్ కిరియా, ధారావత్ బాలు, పూణే పెద్ద వీరస్వామి, ధోనికల శ్రీనివాస్, గుర్రం ప్రభాకర్ గౌడ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకునికి పితృ వియోగం.



### -పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కురవి మే 3,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ రైతు కో ఆర్డినేటర్ బస్వ.వీరేష్ , బస్వ.రామలింగం తండ్రి బస్వ.జగన్నాథం అనారోగ్యం తో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ జగన్నాథం పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట.లాలయ్య, బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్. సీనియర్ నాయకులు షేక్ మస్తాన్, పోతుల రాముర్తి,పాశం వెంకన్న, రాజగోళ్ళ సత్యనారాయణ ఎంపీటీసీ నల్ల.ఉపేందర్, రడం.వీరన్న, గుంటక యాదగిరి గుద్దేటి కమలాకర్ బస్వా. వెంకన్న,బట్టు. కయ్య,మల్లయ్య,నాలం.శ్రీను,బస్వ.తేజ,ఏడేళ్లి.నాగేష్,,గాలి.మల్లికార్జున్,గుంట క.మల్లేష్,శ్రీహరి,రామనాథం,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి.





### ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

### కొత్తగూడ గంగారం మండలాలను అభివృద్ధి చేస్తా.

### నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

### విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన చేసిన సీతక్క.

కొత్తగూడ మే 03 (మేజర్ న్యూస్ (సూర్య )కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి, ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. శనివారం రోజున కొత్తగూడ గంగారం మండలాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, కొత్తగూడ గంగారం మండలాలకు మంచి రోజులు వచ్చాయని తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క అన్నారు,శనివారం మండలంలోని బత్తులపెల్లి, గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్‌లకు భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదలకు నిరంతరం కరెంటు సమస్య లేకుండా అందించాలనే లక్ష్యంతో నేడు బత్తులపెల్లి ,కోమట్లగూడెం గ్రామాల్లో 4 కోట్లతో నూతనంగా మంజూరు చేయడం,జరిగిందని,సబ్‌స్టేషన్ నిర్మాణాలను మూడు నెలల్లోపూర్తిచేయాలన్నారు.సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల పలు గ్రామాల్లో లో ఓల్టేజీ సమస్య తీరడంతో పాటు నిరంతరం విద్యుత్ అందుతుందన్నారు,బత్తులపెల్లిలో 2 కోట్లు, కోమాట్లగూడెంలో 2 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలపై దృష్టి సారించిన విద్యుత్ యంత్రాంగం లో వోల్టేజీ సమస్యను రూపు మాపేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలు నానా పాట్లు పడే వారని రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరంతరం విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని అదేవిధంగా విద్యుత్ ప్రమాదాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు,పంట పొలాల వద్ద నాణ్యమైన విద్యుత్ అందించటంలో ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందని అన్నారు. అదే కాకుండా ఈ గిరిజన ప్రాంతం లో ఓల్టేజ్ సమస్యలు తీర్చడం కోసం సుమారు 75 కోట్ల వ్యయం తో 132/33కేవీ మడగూడెం ఉపకేంద్రం మంజూరు చేయించి త్వరలో పనులు మొదలు పెడతారని తెలియ చేశారు మరియు ఇప్పుడున్నటువంటివిద్యుత్ ఉపకేంద్రాలకు దూరంగా ఉన్నటువంటి ప్రాంతాలైన కామారం, మొండ్రాయిగూడెం విద్యుత్ వినియోగదారుల అవసరార్థం విద్యుత్ ఉపకేంద్రాల ప్రతిపాదనలు పంపించాలానీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ భద్రత పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని గోడ పత్రికను కర పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మినిస్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ పొదుపును మరియు విద్యుత్ భద్రతను పాటించాలని పలు సూచనలు చేస్తూ రైతులు వాడే విద్యుత్ మోటర్లకు ,స్టార్టర్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని,ఇంట్లో తప్పనిసరిగా ఎర్తింగ్ చేసుకోవాలని అన్నారు.అలాగే గాలి దుమారం వచ్చినప్పుడు వైర్లు తెగిపడితే ప్రజలు గమనించాలని రానున్న కాలంలో ఈ రెండు మండలలో ఒక్క విద్యుత్ ప్రమాదం జరగకూడదని ఆదేశించారు.అర్హులైన గృహజ్యోతి లబ్ధిదారులకు ముందు ముందు అవకాశం కల్పిస్తామని అలాగే అవసరమైన చోట వ్యవసాయ దారులకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేస్తామని,గ్రామాలలో ఇంటి వాడకానికి మరియు వ్యవసాయ దారులకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించి లో ఓల్టేజ్ సమస్యలు తీరుస్తామని,అదే విధంగా కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని కుల గణనపై బిఆర్ఎస్ బిజెపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సీతక్క ఘాటుగావిమర్శించారు.కచ్చితంగా ఇతర మండలాల వలే కొత్తగూడ గంగారం మండలాలను అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.అదేవిధంగా కొత్తగూడ గంగారం మండలాలలో దాదాపు అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని , త్వరలో మిగిలిన రోడ్లను కూడా ప్రతి గ్రామం లో గల్లీ గల్లీన నిర్మాణం చేపడతామని గతంలో గంగారం మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా వాగులు ఉదృతంగా ప్రవహించడంతో అనేక ఇబ్బందులు పడేవారని నేడు ఆ సమస్య లేకుండా బ్రిడ్జిలు కల్వర్ట్ ల నిర్మాణం, వెడల్పు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాజు చౌహాన్ చీఫ్ ఇంజనీర్,జె.నరేష్ ఎస్ ఈ, పి.విజయ్ ఆపరేషన్ డిఈ , సునిత కన్స్ట్రక్షన్ డి ఈ , కవిత ఆపరేషన్ ఏడిఈ గూడూరు, ఐలయ్య కన్స్ట్రక్షన్ ఎ డిఈ , ప్రణయ్ ఎ డిఈ సివిల్, సురేష్ ఎ ఈ ఆపరేషన్,రమణ ఎఈ కన్స్ట్రక్షన్, శ్రీధర్ ఎఈ సివిల్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు,తదితరులుపాల్గొన్నారు.

# జర్నలిస్టులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలి

### జనార్ధన చారి

### - లచ్చన్నను పరామర్శిస్తున్న పలు

### సంఘాల నేతలు



మరిపెడ,మే 03,మేజర్ న్యూస్(సూర్య):సమాజానికి ఫోర్త్ ఎస్టేట్ గా పని చేస్తున్న జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను అందించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధన చారి అన్నారు. మరిపెడ మండలం బ్బాయిపాలెం గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ జిన్న లచ్చయ్యను శనివారం వారు వేరు వేరుగా పరామర్శించారు.విధి నిర్వహణలో భాగంగా అనేకమంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతూ అనారోగ్య పాలవుతున్నారని, ప్రభుత్వాలు వారికి తగిన గుర్తింపు ఇవ్వకుండా, కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక సేవకులైన జర్నలిస్టులకు ఆరోగ్య బీమా హెల్త్ కార్డులను తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు.లచ్చయ్య ఆరోగ్య క్షేమాలను తెలుసుకున్నారు.మీ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని సమాజానికి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామపంచాయతీ కార్యదర్శుల పరామర్శ

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో విశ్రాంతి పొందుతున్న జర్నలిస్టు జిన్నా లచ్చన్నను గ్రామపంచాయతీ కార్యదర్శులుపరామర్శించారు.శనివారం ఈ మేరకు ఉల్లెపల్లి కార్యదర్శి మధుకర్, లూనావత్ తండా కార్యదర్శి సిహెచ్ దివ్య తదితరులు, పరామర్శించారు.వారు త్వరగా కోలుకోవాలని కోరారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

### ఏడవ రోజు కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల మే 03 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని మార్చాలంటూ అనుచిత వాక్యాలు చేయడం సరి అయినది కాదని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరేపల్లి, గుమ్మడవల్లి, వెల్లంపల్లి, ఏం పేడు గ్రామాల్లో టిపిసిసి ఆదేశానుసారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్



అభియాన్, కార్యక్రమాన్ని ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు




కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర కోసం జాతి పిత మహాత్మా గాంధీ శాంతియుతంగా అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను ఎదిరించి భారతదేశానికి స్వతంత్రాన్ని అందించిన గొప్ప మేధావి అని, భారతదేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, అలాంటి మహానుభావులను



అవహేళనగా, అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుసేటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమరయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, కోరే చందు, రాగోట్టిపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, ఆరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రమేష్, గుమ్మడవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకినెపల్లి మహేందర్, ఆయా గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదు



### -మంత్రి సీతక్కను బదనాం చేస్తే సహించేది లేదు

### -కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సాంబశివరావు

మంగపేట, మే 3, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని గొల్లగూడెం ఇసుక క్వారీ నిర్వహణ కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు విషయంపై రమణక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖలు సమావేశంలో కొంకతి సాంబశివరావు హాజరై మాట్లాడుతూ భూభారతి, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలపై అధికారులు ఉంటే కావాలనే కలెక్టర్ పై బురద చల్లడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి సీతక్కకు ప్రజల్లో మరింత ఆదరణ వస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కావాలనే మంత్రి సీతక్కపై కూడా పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారన్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ పై ఆరోపణ చేసే వారు తమ స్థాయి ఏంటో తెలుసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ పై, మంత్రి సీతక్క పై ఆరోపణ చేసిన బీఆర్ఎస్ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతం పట్ల ఎమ్మెల్యే హర్షం

### సహకరించిన అధికారులకు సన్మానం

గణపురం, మే 03 మేజర్ న్యూస్ సూర్య: గత నెల 27న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం కావడం పట్ల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అనంతరం అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి



ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఎస్ఐ రేఖ అశోక్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జాబ్ మేళా విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే వేదికపై కృతజ్ఞతలు తెలిపారు.

## ఫర్టిలైజర్ షాప్ యజమాని ఆత్మహత్య



మహదేవపూర్ ,మే 03, మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనివాస్ పల్లె గ్రామానికి చెందిన మార్క రాజేందర్ గౌడ్ (40) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మహాదేవపూర్ మండల కేంద్రంలో గల అయ్యప్ప దేవాలయం ఎదురుగా ఉన్న వాటర్ ట్యాంకు కు శనివారం మధ్యాహ్నం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. కాటారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాప్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న రాజేందర్ కు వ్యాపార రీత్యా అప్పులు అవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడనిస్థానికులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ ఎస్సు పవన్ కుమార్ తెలియజేశారు.

### ఘనంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు



మంగపేట, మే 3, సూర్య(మేజర్ న్యూస్):బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కస్తూరిబాయి వృద్ధాశ్రయంలో కేక్ కట్ చేసి పండ్లు స్వీట్ పంపిణీ చేసినట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, పి ఏ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ , మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, వలీబాబా, తడూరి రఘు ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మేడారం మాజీ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, పిఏ సిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు , జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మండల నాయకురాలు పార్వతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

**18,19నొౌబర్లలో యం(త్రాలతో వరికోయించాలి**

**నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



గణపురం రూరల్ మే 03 మేజర్ న్యూస్: రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని 18,19నంబర్లలో యంత్రాలతో వరికోయించాలని దీంతో తాలు లేకుండా వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో పాఠశాలఆవర ణలో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ రైతులు ముఖ్యంగావరి కోయించేకోతమిషన్లవల్లతాలు ఎక్కువగావచ్చితూకంలో వారు నష్టపోతున్నారని అందుకు భిన్నంగా ఆర్వియంపై18,19నంబర్లు పెడితేతాలు పోయిమే లురకం దాన్యంవస్తుందనిఆధాన్యానికే మద్దతుధరలభిస్తుందని, రైతులనువరికోత మిషన్ వారు మోసంచేస్తున్నారని ఆయన అన్నారు తాసిల్దార్ ,ఎంపీడీవోలు, మిషన్ ఓనర్లకునో టీసులు జారీచేయాలనిఇందుకు భిన్నంగాప్రవర్తిస్తేబ్లాక్ లో పెట్టించేవిధంగాచర్యలు తీసుకో వాలన్నారు.తూకం వేసినతర్వాతట్యాబ్ ఎంట్రీ చేసిరైతుట్రగ్ షీట్ రసీదు తప్పకతీసుకోవాలనిఅప్పుడే న్యాయం జరుగుతుందనిఎమ్మెల్యే రైతులతో అన్నారు. లారీల వారురైతులను ఇబ్బంది పెడితేవారికిఆ లారీలనుబ్లాక్ లిస్టులో పెట్టిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,ఎంపీడీవో, ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎమ్మార్పీఎస్ టిజి మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు**



మల్హర్, మే 03 మేజర్ న్యూస్ సూర్య : అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ టిజి మండల అధ్యక్షులు మంత్రి రాజ బాబు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఈ ప్రభుత్వం ఆదుకుని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ములిగే నక్క మీద తాడిపండు పడ్డట్టు నీటిపారుదల సరిగా లేక భూగర్భ జలాలు అడుగంటీ పొలాలు ఎక్కడికక్కడ ఎండిపోయి రుణ మాఫీ కాకా రైతు భరోసా లేక, రైతులు 10 రూపాయల చొప్పున మిత్తికీ తెచ్చుకొని వ్యవసాయం చేస్తే , ఈ నెలలో కురిసిన అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల లోనే తెలంగాణలో 450 మంది రైతులు,నీళ్ల లేక పంట దిగుబడి రాక తెచ్చిన అప్పులు కట్టలేక, రుణ భారం ఎక్కువ అయి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని వారికీ 20 లక్షల చొప్పున ఎక్స్రేషియా వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ రాష్ట్రంలో ఇంకా పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిచి రంగు మారిన ధాన్యాన్ని తరుగు లేకుంట కొనుకోలు చేయాలనీ, వడగండ్ల వానకు ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




**ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు కొనసాగిస్తాం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

గణపురం, మే 03 మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో 37 మంది లబ్ధిదారులకు 37, లక్షల కు పైగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుంది అని ఇప్పటికే ప్రజా ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

